తానూర్ : భోసి కాశీ విశ్వనాథ్ మందిరంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

ముథోల్ : పశుపతినాథ్ శివాలయంలో దర్శనం కోసం క్యూలో భక్తులు

భైంసా : చెరుకట్ట ఆలయం వద్ద దర్శనం కోసం క్యూలో నిల్చున్న భక్తులు

కుభీర్ : పల్సిలోని కాశీ విశ్వనాథ ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు

నిర్మల్ అర్బన్ : ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఖానాపూర్ శివారు గోదావరిలో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

హర హర మహా దేవ..

- శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు.. కిక్కిరిసిన ఆలయాలు
- వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు
- ఏర్పాట్లు చేసిన అధికారులు, బందోబస్తులో పోలీసులు

హర హర మహా దేవ...శంభో శంకర.. నామస్మరణతో శైవక్షేత్రాలు మార్మోగాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేకువ జామునుంచే పెద్ద సంఖ్యలో తరలివచ్చి.. అభిషేకాలు, బిల్వార్చన, అర్చన, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా చోట్ల గోదావరిలో పుణ్యస్నానాలు చేశారు. పర్వదినం సందర్భంగా ప్రత్యేక ఉపవాసాలు చేసి, రాత్రి ఆలయాల్లో జాగారం చేశారు. వేదపండితులు, వీడీసీల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలీసులు ఆలయాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

దస్తురాబాద్ : గొడిసేర్యాలలో భక్తుల రద్దీ

నిర్మల్ అర్బన్, మార్చి 8 : నిర్మల్ పట్టణం వెంకటాపూర్ కాలనీలోని మహాదేవ మందిరం, నగరేశ్వర వాడ, మల్లన్న గుట్ట, వెంకటాద్రిపేట్‌లోని శివాలయాలు, నగరాజ్‌నగర్‌లోని ఉమామహేశ్వర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేపట్టారు.

నేడు అన్నదానం..

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ కాలనీలోని మహాదేవ్‌పురం మందిరం, నగరేశ్వర వాడలోని శివాలయం, వెంకటాద్రి పేట్ కాలనీలోని ఓంకారేశ్వర ఆలయంతో పాటు పలు ఆలయాల్లో ఉదయం 10 గంటలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయల కమిటీల సభ్యులు తెలిపారు.

కదిలికి కదిలిన భక్తజనం..

దిలావర్‌పూర్, మార్చి 8 : కదిలి పాపహరేశ్వర ఆలయానికి, శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలకు శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు తరలివచ్చారు. శుక్రవారం రాత్రి 12 గంటలకు నుంచే కదిలి ఆలయానికి పెద్ద సంఖ్యలో వచ్చారు. మాతా అన్నపూర్ణా దేవిని దర్శించుకొని తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం వద్ద కోనేరులో పుణ్యస్నానాలు చేసి, స్వామి వారిని దర్శించున్నారు. నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ స్వాతి, నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం కోసం ఆలయం వద్ద భక్తులకు నిర్వాహకులు ఉచితంగా ఆవుపాలు అందించారు. దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం, ఇతర అల్పాహారం ఏర్పాటు చేశారు. నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి, నిర్మల్ గ్రామీణ సీఐ శ్రీనివాస్ బందోబస్తును పరిశీలించారు.

కడెంలో..

కడెం, మార్చి 8 : బెల్లాల్, లింగాపూర్ గోదావరి తీరాలకు భక్తుల తాకిడి పెరిగింది. పుణ్యస్నానాలు ఆచరించి, సమీప ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. లింగాపూర్, ఎలగడప గ్రామాల్లోని ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. రాజరాజేశ్వరుడి దర్శనానికి భక్తులు క్యూలో బారులు తీరారు. లింగాపూర్ రాజరాజేశ్వర ఆలయం, ఎలగడప సమీపంలోని శ్రీ అంగడీశ్వర గురుస్థాన్ మఠం(శివాలయం)లో ప్రత్యేక పూజలు, అఖండ దీపారాధన, మహాగణపతిపూజ, పుణ్యాహవచనం, లఘువ్యాస పూర్వీక రుద్రాభిషేకం, మధ్యాహ్నం పార్వతీపరమేశ్వరుల కల్యాణం, అనంతరం హోమం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, మార్చి 8 : రాంపూర్, గొడిసెర్యాల, మున్యాల, బుట్టాపూర్ గ్రామాల సమీపంలోని గోదావరి తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు, అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు రాజేశ్ ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కోట వేణు దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అభిషేకంతో పాటు, పల్లకీసేవ కార్యక్రమాలు చేశారు.

గొడిసేర్యాలకు పోటెత్తిన భక్తులు

గొడిసేర్యాల శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. ముందుగా స్వామి వారిని దర్శించుకోని మొక్కులను తీర్చుకున్నారు. అర్చకులు లక్ష్మాణ స్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఖానాపూర్ సీఐ మోహన్, దస్తురాబాద్ ఎస్ఐ యాసీర్ అరాఫత్ ఆధ్వర్యంలో కడెం, పెంబి, దస్తురాబాద్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుభీర్‌లో..

కుభీర్, మార్చి 8 : మండల కేంద్రంతో పాటు పార్డి(బీ), పార్డి(కే), పల్సి, సొనారి, మాలేగావ్, నిగ్వ, బ్రహ్మేశ్వర్, పాంగర్‌పాడ్‌లోని జటాశంకర్ తదితర శివాలయాల్లో భక్తులు అభిషేకాలు, బిల్వార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్సిలోని శివాలయంలో భజనలు చేశారు. అన్ని గ్రామాల్లోని శివాలయాల్లో శనివారం అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు.

తానూర్‌లో..

తానూర్, మార్చి 8 : ఎల్విలోని రఘునాథ్, భోసిలోని కాశీవిశ్వనాథ్, బోరిగాంలోని బాలాజీ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భజన కార్యక్రమాలు చేశారు.

భైంసాలో..

భైంసా, మార్చి 8 : కిసాన్‌గల్లిలోని మహాదేవ్ మందిరం, చెరుకట్ట, భట్టిగల్లిలోని శివాలయాల్లో ఉదయం నుంచే భక్తులు అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కిసాన్‌గల్లిలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, సర్పంచ్ అల్లకొండ సాయినాథ్, ఉప సర్పంచ్ గట్టు, మాజీ సర్పంచ్ కుంట రాజలింగు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముథోల్‌లో..

ముథోల్, మార్చి 8 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ముథోల్ పశుపతినాథ్ శివాలయంలో భక్తులు వేకువజామునే క్యూలో నిల్చొని పూజలు చేశారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, మార్చి 8 : గోదావరి తీరంలోని గంగా గౌరి, శ్రీరాంనగర్ శ్రీమహాదేవ అన్నపూర్ణ, సాయినగర్‌లోని శ్రీ భక్త మార్కండేయ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గోదావరిలో పుణ్య స్నానాలు చేసేందుకు పెంబి, ఖానాపూర్ మండలాల భక్తులు తరలివచ్చారు. మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ లింబాంద్రి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఖానాపూర్ రూరల్, మార్చి 8 : తర్లపాడు రాజరాజేశ్వర ఆలయంలో ఆచార్యులు మామిడిపల్లి హరీశ్ వెంకటచార్యులు, బీర్నంది పంచాయతీ పరిధి రంగపేట్‌లోని రాజరాజేశ్వర ఆలయంలో శంకరయ్య, దిలావర్‌పూర్‌లోని రాజరాజేశ్వర ఆలయంలో వినేశ్, పాత ఏల్లాపూర్‌లోని అన్నపూర్ణ మహాదేవ ఆలయంలో రేవంత్, మస్కాపూర్‌లో నూతనంగా ప్రతిష్ఠించిన రాజరాజేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్, మార్చి 8 : యాకర్‌పెల్లిలో బసవేశ్వర, ధని, ఆలూర్‌లో రాజరాజేశ్వర, చించోలి(బి)లో దుబ్బరాజేశుడు, వైకుంఠపూర్‌లో ప్రభుదేవా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, మార్చి 8 : బాబాపూర్ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. సమీపంలోని వాగులో పుణ్యస్నానాలు చేశారు. సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

సోన్‌లో..

సోన్, మార్చి 8 : సోన్ గొడిసిర్యాల రాజరాజేశ్వర స్వామి, సిద్ధులకుంటలోని సిద్దేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమాలు చేశారు.

కుంటాలలో..

కుంటాల, మార్చి, 8 : మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓలా రాజరాజేశ్వర ఆలయం, కుంటాలలోని శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం జరిపించారు. సూర్యపూర్ శ్రీ రాజరాజేశ్వరి ఆలయాన్ని భైంసా ఏపీపీ అరుణ, కుంటాల ఎస్ఐ రజనీకాంత్ దర్శించుకున్నారు. కొన్ని దేవాలయాల్లో జాగరణకు ఆలయ సమితి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

భైంసాలో..

భైంసాటౌన్, మార్చి 8 : మండల వ్యాప్తంగా ఆలయాలన్నీ కిటకిటలాడాయి. భక్తులు శివయ్యకు రుద్రాభిషేకం, బిల్వార్చనలు నిర్వహించారు.

మామడలో..

మామడ, మార్చి 8 : మండలంలోని బూరుగుపెల్లి, కమల్‌కోట్ రాజరాజేశ్వర ఆలయాలతో పాటు పొన్కల్ నాగదేవత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలు, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. బూరుగుపెల్లి శివాలయంలో డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరిరావు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు భీంరెడ్డి, బాపయ్య పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), మార్చి 8 : డొంగుర్‌గాం సిద్దేశ్వర, టెంబుర్ని శ్రీ చక్ర శివలింగేశ్వర ఆలయంలో భక్తులు అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. గొల్ల మల్లయ్య కుటుంబ సభ్యులు గోశాలకు దూడను దానం చేశారు.

కడెం : అంగడీశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కుంటాల : సూర్యాపూర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో..

భైంసాటౌన్ : సిరాల శివాలయంలో బారులు తీరిన భక్తులు

లక్ష్మణచాంద : కోడె మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

దస్తురాబాద్ : శివపార్వతుల కళ్యాణోత్సవం..

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

నిర్మల్ అర్బన్ : ఎస్పీ జానకీ షర్మిలను సన్మానిస్తున్న పాకాల రాంచందర్

నిర్మల్ అర్బన్, మార్చి 8 : దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాకాల రాంచందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ జానకీ షర్మిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలమొక్క అందించి, శాలువాతో సన్మానించారు. మహిళా ఎస్పీగా జిల్లాకు సేవలను అందించడం అభినందనీయమని తెలిపారు. వీరి వెంట అనుముల భాస్కర్, కూన రాజేశ్వర్, ప్రభాకర్ గౌడ్ తదితరులున్నారు.

జామ్ గురుకులంలో..

సారంగాపూర్, మార్చి 8 : జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రమాకళ్యాణి మాట్లాడుతూ.. సృష్టికి మూలం మహిళ అని, వారు లేనిదే మానవ మనుగడ లేదన్నారు. ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని సూచించారు. అనంతరం మహిళా అధ్యాపకులను శాలువాలతో సన్మానించారు. ఇందులో వైస్ ప్రిన్సిపాల్ అతియా ఫాతిమా, జూనియర్ వీపీ సుప్రియ, సూపరింటెండెంట్ రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ గంగయ్య, బీసీఈ గోవర్ధన్, అధ్యాపకులు స్వప్న, స్వరూపారాణి, స్వరూప, వినోద్, సూర్యకాంత్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, మార్చి 8 : కడెం ప్రభుత్వ దవాఖానలో మహిళా సిబ్బందిని స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. సమాజంలో మహిళల ప్రాముఖ్యత గురించి ప్రముఖ విద్యావేత్త జడ ఇందూర్‌నేత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్రుపటేల్, సురేశ్, రమేశ్, రాజన్న, జడ రాజేశ్వర్, తెలంగాణ ఉద్యమకారుడు చిటెటి నరేశ్, సామాజిక కార్యకర్త ఆర్ల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో..

సోన్, మార్చి 8 : నిర్మల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి మహిళా ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బందిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీలను గౌరవించడం భారతీయ సంస్కృతీ సాంప్రదాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఏపీవో, తదితరులున్నారు.

భైంసా : మాట్లాడుతున్న వాడేకర్ లక్ష్మణ్

భైంసా ఆశ్రమ పాఠశాలలో..

భైంసా, మార్చి 8 : పట్టణంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం పదోతరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాడేకర్ లక్ష్మణ్, తోట లక్ష్మణ్, విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

జిల్లెడుకుంటలో..

ఖానాపూర్ రూరల్, మార్చి 8 : బీర్నంది పంచాయతీ పరిధి జిల్లెడుకుంటలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నంది సమత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా పంథా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య, మాడావి అంకుశరాంప కార్యదర్శి, జిజాబాయి, సోం బాయి, అంజనీ బాయి, తులసీ బాయి, విమల బాయి, రంశ, జంగు బాయి తదతరులు పాల్గొన్నారు.

కడెం ఆసుపత్రిలో మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న నాయకులు

సోన్ : ఎంపీటీసీలు, సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్ : ప్రిన్సిపాల్ రమాకళ్యాణిని సన్మానిస్తున్న అధ్యాపకులు

ఖానాపూర్ రూరల్ : మాట్లాడుతున్న ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నంది సమత

నేటి నుంచి పార్డి(బీ)లో జాతర..

కుభీర్, మార్చి 8 : మహాశివరాత్రి సందర్భంగా పార్డి(బీ) గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుంచి ఐదు రోజుల పాటు జాతర కొనసాగనున్నది. శనివారం శివపార్వతుల కళ్యాణం రాత్రి 12 గంటలకు ఉంటుంది. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, సోమవారం స్వామివారికి అంబళ్ల సమర్పణ, మంగళవారం కుస్తీ పోటీలు, నాగవెల్లి, అగ్నిగుండ ప్రవేశం, అన్నదానం, బుధవారంతో జాతర ముగియనుందని ఆలయ కమిటీ చైర్మన్ వీ మోహన్ తెలిపారు.

12న తైబజార్ వేలం

ఖానాపూర్, మార్చి 8 : ఖానాపూర్ పట్టణంలోని అంగడీ బజార్(మొగల్‌పుర) ఏరియాలోని ఖాళీ స్థలంలో నిర్వహించే వారసంతలో మున్సిపల్ టాక్స్ వసూలు చేసేందుకు గాను ఈ నెల 12న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు చైర్మన్ రాజురా సత్యం తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏడాది కాలనికి పట్టణంలో రోడ్లపై తోపుడు బండ్లు, లారీ, ట్రాలీ ఆటో, చాప పరుచుటకు బహిరంగా వేలం ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనే వారు ఈ నెల 11వ తేదీలోగా మున్సిపల్ కమిషనర్ పేరున రూ.2 లక్షల డీడీ చెల్లించాలని సూచించారు. వేలంలో పాల్గొనే వారు మున్సిపాలిటీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనలు వర్తిస్తాయని చెప్పారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సోన్, మార్చి 8 : నిర్మల్ మండలంలోని ముజ్గిలోని ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా శుక్రవారం సారంగాపూర్ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంతోష్, నాయకులు ఎంబరి గంగాధర్, దశరథ రాజేశ్వర్, గుమ్ముల రవి, బద్దం లింగారెడ్డి, శ్రీనివాస్, ఎంబరి తిరుపతి, గంగాధర్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

సప్తాహ దిండు ఊరేగింపు

ముథోల్, మార్చి 8 : ముథోల్‌లోని పశుపతినాథ్ శివాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సప్తాహ దిండును శుక్రవారం సాయంత్రం వీడీసీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. ముందుగా భజన దిండులు పలు కీర్తనలు చేస్తూ స్థానిక శివాలయంలో పూజలు చేసిన అనంతరం శోభాయాత్రగా హనుమాన్, మహాలక్ష్మి ఆలయాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మహిళలు హారతులతో పాల్గొన్నారు.

గుండెపోటుతో హెచ్ఎం మృతి

దిలావర్‌పూర్, మార్చి 8 : దిలావర్‌పూర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకట నర్సయ్య (60) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు తెలిపారు. మెట్‌పల్లిలో స్థిరపడిన నర్సయ్య, అక్కడి నుంచే విధులకు హాజరయ్యేవారు. కొంతకాలంగా మధుమేహంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం గుండెపోటు వచ్చి, మృతిచెందారు.

తల్లీబిడ్డలకు ప్రాణం పోసిన జీడీఆర్ వైద్యులు

భైంసా, మార్చి 8 : ఏడు నెలలు కూడా నిండని గర్భిణికి పురిటినొప్పులు వచ్చి ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో జీడీఆర్ మల్టీస్పెషాలిటీ దవాఖాన సిబ్బంది వైద్యం అందించి తల్లీబిడ్డలను రక్షించారు. ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ తండాకు చెందిన రాజు రాథోడ్ భార్య విద్యారాథోడ్ ఏడు నెలల గర్భిణి. ఆమెకు ఒక్కసారిగా పురిటినొప్పులు రావడంతో, వెంటనే కుటుంబసభ్యులు జీడీఆర్ దవాఖానకు తీసుకొచ్చారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో వైద్యులు అనిల్ జాదవ్, దీప, సుమలత, సూర్యకాంత్ శస్త్ర చికిత్సచేసి తల్లీబిడ్డలను రక్షించారు. మెరుగైన వైద్యం అందించిన డాక్టర్లకు కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

ఏడు నెలల పాపతో వైద్యులు, కుటుంబ సభ్యులు

భక్తి మార్గంలో నడవాలి

దస్తురాబాద్, మార్చి 8 : ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడువాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మున్యాల గోండు గూడెంలోని నాగుస్వామి, జగదాంబా ఆలయంలో శుక్రవారం కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను, కుల దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆలయ అర్చకులు నాగుస్వామితో కలిసి ప్రారంభించారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు నాగుస్వామి తీర్థ ప్రసాదాలు అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, యూత్ అధ్యక్షుడు గుండా నరేశ్, నాయకులు చుంచు భూమన్న, కొమురెల్లి, వెంకటేశ్, సురేందర్, కిరణ్, రమేశ్, దయాకర్, మోహన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కుస్తీ పోటీలు

కుంటాల, మార్చి 8 : కుంటాల మండలం సూర్యాపూర్ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా 57 ఏళ్ల నుంచి కుస్తీ పోటీలను నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా శనివారం పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి మల్లయోధులు ఈ పోటీల్లో తలపడుతారని పేర్కొన్నారు. పోటీల అనంతరం అన్నదానం ఉంటుందని తెలిపారు. ఓలాలో 10న నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677